దక్షిణామూర్తి ఓ పెద్ద ఆఫీసులో పెషనాఫీసరు. ఇచ్చిన ఉద్యోగం చేసుకుంటూ పోవడం తప్ప ఒకళ్ళకు ఉద్యోగం ఇప్పించగల పవరు లేదు. అందుకే ఓ నెల్లాళ్ళుగా

తెగులు ఇదే కదా! ఇటు క్రిందకు దిగలేరు. అటు పైకి ఎగ్రాకలేరు.

ఇలాంటి తరుణంలో అతని చెవుల్లో

# తెలుగువాడు

పాలకూర్ల సీతాలత

కృంగిపోతున్నాడు. అతని తమ్ముడు శ్రీపతి డిగ్రీ రెండు సార్లు డింకీ కొట్టి ఈ మధ్యే తండ్రి కాలం చేసిన కారణంగా దక్షిణామూర్తితోనే వుంటున్నాడు. దక్షిణామూర్తి తమ్ముడి కోసం నానా గడ్డి కరుస్తూ చోట్ల ప్రయత్నించాడు. కానీ ఫలితం కన్పించలేదు. శ్రీపతికి సినిమాలంటే ఉన్న ఆసక్తి పని మీద లేదు. సినిమా రివ్యూలు, కథలు చదవడంలో ఉన్న శ్రద్ధ ఉద్యోగ ప్రకటనలు చూడటంలో లేదు. ఒకసారే చూసిన సినిమాలోని డైలాగుల్ని గుర్తుంచుకోగల్గిన అతని మెదడు జనరల్ నాలెడ్జి పుస్తకంలోని విష

అమృతం పోసినట్లు ఒక వార్త అందింది. అమృతం దొరికితే నోట్లో పోసుకుంటారు కానీ చెవిలో పోసుకుంటారా అని మీరు ప్రశ్నిస్తే జవాబు చెప్పడం నాకు చేతకాదు. వాళ్ళ ఆఫీసులోనే ఒక యు. డి. సి. పోస్టు ఖాళీ అయ్యింది. డిపార్ట్‌మెంటల్‌గా కాక, బైటివాళ్ళని ఎవర్నైనా తీసుకోవాలనుకుంటున్నారు. దాంతో దక్షిణామూర్తికి ఏనుగు ఎక్కినంత పని అయ్యింది. ఆ పోస్టు నింపే ఫుల్ పవర్సు ఆ ఆఫీసు మేనేజర్‌గారివే. ఎలాగోలా ఆయన కడుపో, కాళ్ళో పట్టుకుంటే పని జరుగుతుందన్పించింది.

ఎప్పుడూ బూట్లలో దాగి వుంటాయి. ఆ బూట్లు టేబుల్ క్రిందుగా వుంటాయి. కాళ్ళు పట్టుకోవాలంటే తను టేబుల్ క్రిందకు దూరాలి. కాబట్టి కడుపు, కాళ్ళు పట్టుకునే ఉద్దేశ్యం విరమించుకుని ఆయన్ని ఇంటిదగ్గర

పళ్ళ బుట్టతో కల్సి ఒక నమస్కారం పెట్టాలని నిశ్చయించుకున్నాడు. అది వేసవి కాలం కావడంతో మామిడి పళ్ళయితే బావుంటాయని అన్పించి ఒక పెద్ద బుట్టనిండా పళ్ళు కొని నింపి రిక్షాలో ఆ సాయంత్రం ఆయనింటికి బయలుదేరాడు. పళ్ళు కొన్నందుకు అతను అంత బాధ పడలేదు. ఎవరో పార్టీ ఆ రోజు లంచంగా ఇచ్చిన డబ్బుతోటే ఆ పళ్ళు కొన్నాడు కనుక.

ఇక్కడ వాళ్ళ ఆఫీసరు గురించి చెప్పడం అప్రస్తుతం కాదు.

ఆయన పేరు 'బందోపాధ్యాయ' బెంగాలీ వాడు. ఆయన తండ్రి నిజంగానే ఉపాధ్యాయుడు. ఆకారం ఒక చిన్న సైజు ఏనుగులా వుంటుంది. ముఖం కోసిన కంపిగడలా వుంటుంది. ఆయన పెట్టుకునే బెల్టుతో పీపా చుట్టుకొలత ఈజీగా కొలవచ్చు. దూరంనుంచి ఆయన నడిచిరావడం చూస్తే కొండకు చలనం ఎలా వచ్చిందిరా?" అని ప్రజలు ఆశ్చర్యపడే అవకాశాలు ఉన్నాయి.

దక్షిణామూర్తి ఆ మనిషిచేత ఆయనకు నమస్కారం పెట్టాడు. పళ్ళబుట్ట రిక్షావాడిచేత

**అయినవాడికి ఆకుల్లోనూ, కానివాడికి కంచాల్లోనూ, పెట్టావని అందరూ అంటారు. మిగతావాళ్ళ సంగతి వదిలేసినా మావాడికి సహాయం చెయ్యకపోవడం అన్న విషయం నాకూ బాధగానే వుంటుంది. నువ్వంటే నాకు ఇష్టంలేదనో, చెడ్డ అభిప్రాయం వుందనో అందుకే...**

యాల్ని గుర్తుంచుకోలేదు. అందుకే శ్రీపతి అన్నగారికో సమస్యగా తయారయ్యాడు.

ఈ వేసవిని రోజూ కూలీకి ఇటుక లు మోసెయ్యడానికైనా వెళ్ళు అని తిని తిరగొద్దు... అని రోజూ అనుకునేవాడు. కానీ మన తెలుగింటి అహం అడ్డుపడి అది ఇప్పటిది. మధ్య తరగతి జీవితాల్లో వున్న

కానీ ఆ ఆఫీసరు అస్తమానూ టేబుల్ వెనుకగా కుర్చీలో కూర్చుంటాడు. ఎత్తుగా కడుపు ఉండటంతో అది టేబుల్ కొసకు తగులుతూంటుంది. ఆ పొజిషన్లో ఆయన కడుపు పట్టుకోవడం కష్టమే. ఇక కాళ్ళ సంగతికి వస్తే అది కూడా కష్టంగానే అని పించింది దక్షిణామూర్తికి. ఆ పాదాలు

లోపల పెట్టించి అతన్ని పంపేశాడు.

"ఇవేమిటి?" అడిగేడుఆఫీసరు అవేమిటో స్పష్టంగా కన్పిస్తున్నా. తెలుగులో అడగలేదు ఆయ కు తెలుగురాదు కాబట్టి దక్షిణామూర్తి కూడా తెలుగుతో జవాబు ఇవ్వలేదు. ఆతనికి తెల్గువచ్చు కాబట్టి సంభాషణం ఆంగ్లంలోనే ప్రారంభించేడు దక్షిణామూర్తి.



వాళ్ళున్నఊరు హిందీ రాష్ట్రపు బోర్డర్‌లో వుండటంతో హిందీ, తెలుగు రెండూ చెల్లు తుంటాయి. ఇంగ్లీషు సరేసరి.

అక్కడికొచ్చిన కొత్తలో దక్షిణామూర్తికి హిందీ మాట్లాడెయ్యాలని కోరిక వుండేది. పైగా హిందీ చాలా తేలికభాష అని అతని భావం. ఏదైనా మాట్లాడి చివర్లో 'హై' అంటే అది హిందీ అయిపోతుందనే దురుద్దేశ్యంలో వుండేవాడు. అందుకే ఆఫీసుకి ఎవడో హిందివాడు వస్తే.

"మీకేంకావాలి హై?" అన్నాడు వాళ్ళుతెల్ల ముఖం వేశాడు.

"కూర్చోండి హై...." అన్నాడు సైగతో అర్థం అయి కూర్చున్నాడతను. దాంతో అతనికి అంతా అర్థమైపోతోందనుకుని.

"మీరేపనిమీద వచ్చారో చెప్పండిహై. పార్టీలకు ఇబ్బంది కల్గించడం నా జాతకంలో లేదు హై...." అన్నాడు. దాంతో ఆ మనిషి తారెత్తిపోయి అ పక్కవాడిని శరణుకోరాడు వాళ్ళు కల్పించుకుని దక్షిణామూర్తిని చివాట్లు వేశారు. ఆ తర్వాత ఇంగ్లీషులో కథ నడిపించాడు.

దాంతో హిందీఅంటే ఒళ్ళుమండి ఆ భాష

నేర్చుకోలేము. తెలుగువాడు కాకపోతే ఇంగ్లీషుకి జై కొట్టేస్తాడు.

బందోపాధ్యాయ అడిగిన ప్రశ్నకి అదేమిటో చెప్పాక. అవి చాలారుచిగా వుంటాయన్నాడు తమ వూర్నుంచి ఎవరో తెచ్చిఇస్తే అవి ఆయనకు ఇష్టమైనట్లు చెప్పాడు. ఆయన సంతోషించాడు. ఇంతలో బిస్కట్లు, టీ వచ్చాయి.

వాటిని నములుతూ, త్రాగుతూ (వరుసగా) అసలు విషయం కొంచెం కొంచెంగా కక్కేడు నాలుగుసార్లు పళ్ళబుట్టకేసి చూశాడు. అయిదుసార్లు బందోపాధ్యాయ ముఖంలోకి చూశాడు. ఆరుసార్లు తన అరచేతుల్ని చూసుకున్నాడు. ఏడుసార్లు ఆయన కాళ్ళవైపు చూశాడు. ఎనిమిది సార్లు లోపలి కర్టెన్ వంక చూశాడు ఆయనభార్య కన్పిస్తుందేమో ఆమెని పార్వతీదేవి అని పొగుడుదామని. తొమ్మిదిసార్లు ఆయన పక్కనే కూర్చున్న బొచ్చుకుక్క వైపు చూశాడు. పదిసార్లు పైన తిరుగుతున్న సీలింగ్ ఫేన్ వంక చూశాడు.

అంతా విని వెంటనే జవాబు చెప్పలేదు బందోపాధ్యాయగారు. దక్షిణామూర్తిలో సస్పెన్స్ బయలుదేరింది.

ఈయనేమిటి ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్‌కి స్నేహితుడా? లేక బి. యర్. చోప్రాకి బంధువా? ఇంత సస్పెన్సు క్రియేట్ చేస్తున్నాడేమిటి అనుకున్నాడు.

లోపల్నుంచి భార్యను పిలిచాడు. అపాయింట్ మెంట్ ఆర్డర్ తయారుచేసి ఇంటికి తెచ్చాడేమో! దాన్ని తెమ్మని కాబోలు భార్యని పిలుస్తుంటే.... దాన్ని తీసుకుని పేపరుని తన చేతికి ఇచ్చేస్తాడేమో!.... ఆలోచిస్తున్నాడు దక్షిణామూర్తి.

అంతలో లోపల్నుంచి పిలువబడ్డ వాళ్ళావిడ వచ్చింది. అగ్గిపెట్టె తెమ్మన్నాడు ఆవిడ్ని.

అపాయింట్ మెంటు ఆర్డరు అనబోయి అగ్గిపెట్టె అన్నాడేమో అని అనుకున్నాడు దక్షిణామూర్తి.

ఆ వచ్చిన అగ్గిపెట్టెతో జేబులోవున్న సిగార్ తీసి వెలిగించుకుని చిన్నగా దగ్గాడు ఆఫీసరు.

మరో అయిదు నిమిషాలైనా ఆఫీసరు మాట్లాడకపోతే బాలమురళీకృష్ణ పాడిన రామదాసు కీర్తన 'పలుకే బంగారమాయెనా?' గుర్తొచ్చింది దక్షిణామూర్తికి. ఆ గుర్తొచ్చిన పాట మర్చిపోయేలా ఆఫీసరు మాట్లాడేడు.

"చూడు దక్షిణామూర్తీ! నేను నీతో ఫ్రాంక్‌గా మాట్లాడాలా వద్దా అనే ఆలోచనతో ఇంతసేపూ గడిపేశాను. ఆ ఆలోచనలోనే ఇంతసేపూ సైలెంటుగా వున్నా నీతో అబద్ధం చెప్పి. చూద్దాంలే అని ఆశపెట్టి ఆ తర్వాత సారీ అని అనే కంటే నిర్మొహమాటంగా మాట్లాడాలనే నిర్ణయించుకున్నాను. మన ఆఫీసులోనే బెనర్జీ అనే క్లర్కు పనిచేస్తున్నాడు తెల్సుకదా! వాళ్ళ తమ్ముడొకడు ఉద్యోగం కోసం చూస్తున్నాడు. ఈ ఉద్యోగం అతనికి ఇద్దామనుకుంటున్నాను........ దక్షిణామూర్తి ముఖంలోకి చూశాడు.

దక్షిణామూర్తి ఇబ్బందిగా కుర్చీలో కదిలాడు.

"నేను బెంగాలీ వాడ్ని. వాడూ బెంగాలీ వాడే. వాడికే సహాయం చెయ్యడం నా ధర్మం. ఇలాంటి ఫీలింగ్స్ వుంచుకోకూడదన్నది నిజమే అయినా అంత నిజాయితీగా వుండటం చాలా మందికి సాధ్యం కాదు. ఆ చాలా మందిలో నేనూ ఒకడ్ని. వాడిని కాదని మీ వాడికి ఉద్యోగం ఇస్తే రేపు మా సంఘంలో నా పరిస్థితి ఎంత ఘోరంగా వుంటుందో తెలుసా? అయిన వాడికి ఆకుల్లోనూ, కాని వాడికి కంచాల్లోనూ, పెట్టా'నని అందరూ అంటారు. మిగతా వాళ్ళ సంగతి వదిలేసినా మావాడికి సహాయం చెయ్యకపోవడం అన్న విషయం నాకూ బాధగానే వుంటుంది. నువ్వంటే నాకు ఇష్టంలేదనో, చెడ్డ అభిప్రాయం వుందనో అందుకే ఈ సహాయం చెయ్యటం లేదని అనుకుంటే నువ్వు పొరపాటు పడినట్లే. కాబట్టి నువ్వేం అనుకోకు.." చెప్పడం పూర్తి చేసి చిన్నగా దగ్గేడు ఆఫీసరు.

ఆయన నిర్మొహమాటత్వానికి తల తిరిగిపోయింది దక్షిణామూర్తికి.

ఇంకా ఎక్కువగా తిరిగిపోతుందేమోనని రెండు చేతులతో తల పట్టుకున్నాడు దక్షిణామూర్తి.


అతని పోజు చూసి "ఏమిటంత డల్ అయిపోయావు?" అన్నాడు ఆఫీసరు.

చేతులు తలమీంచి తీసేశాడు.

ఇంక చెయ్యగలిగేది లేదు కనుక లేచి "వెళ్ళి వస్తానండీ...." అన్నాడు.

"మరోలా అనుకోకు...." తిరిగి పాడేడు ఆయన.

ఇంతలో తను తెచ్చిన పళ్ళబుట్ట గుర్తొచ్చి దాని వైపు దిగులుగా చూశాడు. 'వెనక్కి తీసుకుపోదామా?' అన్న ఆలోచన వచ్చింది గానీ బాగుండదని సరిపుచ్చుకున్నాడు. పెళ్ళి చూపులు అయ్యాక పిల్ల నచ్చలేదన్న మగ




**ముద్దు**

"రాధా! నీ అందం. చూస్తుంటే మతి పోతోంది. ఒక్క ముద్దియ్యవూ!.... ప్లీజ్...." అడిగాడు రావు.

"అమ్మో! ఇంకేమైనా వుందా, మానాన్న అసలే సెన్సార్ బోర్డు మెంబరు...." అంది రాధ భయంగా.

—రత్న (విశాఖపట్నం)

**మందు**





దూరం!

అది టి.బీ ఆసుపత్రి.

ఒక రోగి చాలా పొడవైన పైపు పీలుస్తున్నాడు.

అది చూసిన డాక్టర్ కి కోపం వచ్చింది.

"ఏమిటాపని?" అడిగాడు.

"మీరే కదండీ! పొగాకుకి బాగా దూరంగా వుండమన్నారు...." చెప్పాడా రోగి.

—పి. సుబ్బారావు (విజయనగరం)

పెళ్లి వార్ని టిఫిన్ కర్చులు ఇచ్చెయ్యమని ఆడ పెళ్ళి వారు అడగరు. ఆవిషయం గుర్తొచ్చింది.

సెలవు తీసుకుని మెట్లు దిగాడు దక్షిణామూర్తి.

ఆ మెట్ల చివర రోడ్డు మీద చాలా పగిలిన కుండ పెంకులు కన్పించాయి దక్షిణామూర్తికి.

బహుశా ఆఫీసరుగారు అందరితోనూకూడా ఇలాగే కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడతాడు కాబోలు. అందుకే అన్ని పగిలిన పెంకులు కన్పించాయి అనుకున్నాడు దక్షిణమూర్తి.

దిగులుగా ఇల్లు చేరాడు.

ఉద్యోగంలేని శ్రీపతికి ఏదిగులూ లేదు. ఆ రోజు చూసొచ్చిన మ్యాట్నీ సినిమాలో పాటేదో పాడుకుంటున్నాడు.

* * *

ఒక ఏడాది గడిచిపోయింది.

ఈ ఏడాదిలో దక్షిణామూర్తి జీవితంలో గానీ, శ్రీపతి జీవితంలోగానీ ఏ మార్పులేదు. మార్పల్లా ఒక్క బందోపాధ్యాయ విషయంలోనే. ఆయనకి అక్కడ్నుంచి బదిలీ అయిపోయింది. ఆ స్థానంలో మాధవరావుగారనే ఆయన వచ్చారు.

బందోపాధ్యాయద్వారా ఆఫీసులో ఉద్యోగం సంపాదించిన శ్రేష్టినిచూస్తే దక్షిణామూర్తికి రోజూ కడుపులో మంటగా వుంటోంది. అందుకని సాయంత్రం ఇంటికిరాగానే కాఫీకి బదులు ఒక గ్లాసు పంచదారనీళ్ళు తాగుతున్నాడు. పంచదార ధర మరీ చుక్కలు తాకడంవల్లరోజూ ఈ పంచదార నీళ్ళు తాగడం కష్టం అన్పించిన దక్షిణామూర్తి తనకున్న పలుకుబడితో శెనర్జీని వేరే సెక్షన్ కి ట్రాన్సుఫర్ చేసి కొంత కడుపు మంట తగ్గించుకున్నాడు. తద్వారా పంచదార నీళ్ళు తాగే అవసరం తప్పింది.

కొత్త ఆఫీసర్ మాధవరావుగార్ని బాగా పట్టేడు దక్షిణామూర్తి. వెంటనే అందువల్ల లాభంలేకపోయినా ముందుముందు వుంటుందని ఆ పనిచేశాడు. కొత్తగా బట్టలు కుట్టించుకుంటూ టైలర్ తో "పెద్దపెద్ద జేబులు పెట్టవోయ్" అన్నాడు దక్షిణామూర్తి. ఎందుకని అడిగితే "మా ఆఫీసర్ని జేబులో వేసుకోవాలోయ్!...." అన్నాడు.

అవసరం ఉన్నా లేకపోయినా మాధవనామ స్మరణ, మాధవదర్శనం, లలితాస్తోత్రం చేస్తున్నాడు. (మాధవరావు భార్య పేరు లలిత అని ముందుగా చెప్పకపోవడం నా తప్పు. మన్నించు పాఠకా!....) ఎన్నో ప్రయాశలుపడి మొత్తానికి మాధవరావు ఆంతరంగికుడయ్యాడు.

"మా సెక్షన్ లో పని మరీ ఎక్కువయిపోతోందండీ! మరో హేండు వుంటేగానీ కష్టం సార్!" అన్నాడు దక్షిణామూర్తి.

మాధవరావు అయోమయంలో పడిపోయాడు.

"అదేమిటయ్యా! మరో హేండు ఎక్కడనుంచి వస్తుంది! భగవంతుడు మనకిచ్చినవే రెండు చేతులు. అవి మూడుగా చెయ్యడం మానవ మాత్రుల తరమా? మూడో చేతిని అతికించగల టెక్నిక్ మెడికల్ ఫీలులో డెవలప్ అయిందో లేదో తెలియదోయ్! పోనీ నువ్వు కనుక్కో. నీకు తెల్సిన గొప్ప డాక్టరు వుంటే.." అన్నాడు మాధవరావు.

దక్షిణామూర్తి చిన్నబోయాడు. మాధవరావుగార్కి నిజంగా అర్థం కాలేక అలా అన్నాడో లేక అర్థం అయ్యా వేళాకోళం చేస్తున్నాడో తెలియలేదు. ఇంతలో మాధవరావు తల గోక్కున్నాడు. గోళ్ళలో మట్టి దూరింది. ఆ మట్టిని మరో గోటితో తీశాడు.


ఇదంతా చూసిన దక్షిణామూర్తికి అర్థం అయ్యింది. మాధవరావు పెద్ద ఆఫీసరేగానీ అతనిది మట్టి బుర్ర. తన మాటల్ని నిజంగానే అర్థం చేసుకోలేదు.

అప్పుడు ఆయనకు "హేండ్" అంటే ఏమిటో బోధపరిచాడు. ఒక మనిషిని ఎక్కువగా వేసుకోవాలని నచ్చ చెప్పాడు. "అందుకు రూల్సు ఒప్పుతాయా?" మాధవరావు అడిగేడు.

"అందుకుతగ్గ ప్లానంతా నేనే వేస్తాను. ఆ భారం నాకు వదిలెయ్యండి...." అన్నాడు సరే అన్పించుకున్నాడు.

ఆ తర్వాత వెంటనే దక్షిణామూర్తి భుజం కొంచెం వంగింది. ఎందుకా అని ఆశ్చర్యపడ్డాడు. "ఓహో! ఈ భారం భుజంమీద వేసుకున్నందుకే ఇలా అయ్యిం..." అని తెల్సుకుని సర్దుకున్నాడు.

ఆ తర్వాత జరగవల్సిన తతంగం అంతా జరిపించాడు. ఒక క్లర్కు పోస్టు కావాలని రికమెండు చేశాడు. హెడ్డాఫీసు అందుకు తిరగ్గొడితే ఏ స్టాటిస్టిక్సుతోసహా జవాబు రాసి వాళ్ళని ఒప్పించాడు. పేపర్లో అడ్వర్టయిజ్మెంటు ఇప్పించాడు. ఇంటర్వ్యూలు జరిపించాడు. అందులో తమ్ముడు శ్రీపతి వుండేలా చూశాడు. ఫలితాలు తెలియడం



మాత్రం తరువాయి.

ఆ సాయంత్రం మాధవరావుగారింటికి బయలుదేరాడు దక్షిణామూర్తి. గతంలోలా మామిడిపండ్లబుట్ట అనవసరం అనుకొని ఒక అరటిపళ్ళ గెల తీసుకున్నాడు.

మాధవరావుగారి ఇల్లు చేరగానె మామూలుగా మాధవనామస్మరణ చేశాడు. లలితా స్తోత్రం చదివాడు.

అరటిపళ్ళగెల స్వయంగా లోపలపెట్టి వచ్చి కూర్చున్నాడు.

"సార్! ఇంటర్వ్యూ లో ఎవర్ని సెలక్టు చేశారు సార్?.... "అడిగేడు.

"ఇంకా ఫైనల్ ఎసెస్‌మెంటు చెయ్య లేదోయ్!.... రేపు చూద్దాం..." అన్నాడాయన.

వెంటనే జేబులోంచి ముంతతీసి బైట పెట్టాడు.

"ఏమిటోయ్ అది:" అన్నాడు.

"ముంతసార్! ఛల్లకొచ్చి ముంత దాయ డం ఎందుకని బైటకు తీశాను.

"అసలు పాలవాడు సరిగా నాల్గురోజు నుంచి పాలు ఇయ్యడంలేదు. నీకు మజ్జిగ ఇయ్యడం కుదురుతుందో కుదరదో. అయినా అడుగుతాను.." అని లలితా...' అంటూ భార్యని పిలిచాడు.

మాధవరావు మళ్ళీ తలగోక్కోవడంతో ఆయనది మట్టిబుర్ర అన్న విషయం గుర్తు కొచ్చింది దక్షిణామూర్తికి ఆయనతో తిన్నగా మాట్లాడటం మంచిదని అనుకున్నాడు.

"అద్బే!.. నాకు కావల్సింది మజ్జిగ కాదండీ! మా శ్రీపతికి ఉద్యోగం.. అన్నాడు.

ఇంతలో లలిత దక్షిణామూర్తి తెచ్చిన గెల లోంచి పండిన అరడజనుపళ్ళు పళ్ళెంలో పెట్టి తెచ్చి ఇద్దరిముందూ వుంచింది మాధవరావు గారు ఒక పండుతిని "బాగుందోయ్" అన్నారు

"చిత్తం..." అన్నాడు తనూ ఒకపండు తీసుకుంటూ దక్షిణామూర్తి రెండోపండు పూర్తి చేసి ఆయన "చాలాబాగుందోయ్..." అన్నారు

"చిత్తం.., చిత్త..." అన్నాడు దక్షిణామూర్తి.

మూడోపండు పూర్తిచేసి ఆయన "చాలా చాలా బాగుందోయ్..." అన్నారు.

"చిత్తం,. చిత్తం., చిత్తం..." అన్నాడు దక్షిణామూర్తి ఈయన ఇలాగే మరోనాలుగు అరటిపళ్ళు లాగిస్తే భుక్తాయాసం పెరిగి శ్రీపతి ఉద్యోగం గురించి ఈ రోజుకింక మాట్లాడలేనని అంటాడేమో అని భయపడి దక్షిణామూర్తి ఆయనతో సంగతి వివరంగా విన్నవించుకున్నాడు.

"అయ్యా! అదీసంగతి! ఈ ఉద్యోగం ఎలాగైనా శ్రీపతికి రావాలిసార్!" అన్నాడు మాధవరావుగారి కాళ్ళు పట్టుకునే ప్రయత్నంతో

మాధవరావుగారు జాగరీహిట్ స్టోన్‌లాగ రెండు నిముషాలు మాట్లాడలేదు. (అంటే, బెల్లంకొట్టిన రాయిలా అన్నమాట)

ఆ తర్వాత

"చూడు దక్షిణామూర్తీ! నువ్వు తెచ్చిన అరటిపళ్ళు బాగున్నాయిగానీ ఉద్యోగం విషయంలో నిర్మొహమాటంగా మాట్లాడతాను. నేను తెలుగువాడిని శ్రీపతి తెలుగువాడు. అతన్ని నేను సెలక్టుచేస్తే శ్రీపతిలో వర్త్ లేకున్నా కేవలం ఫీలింగ్‌తోనే సెలక్టు చేశానని అందరూ అనుకుంటారు. పైగా ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళందర్లోనూ శ్రీపతే తెలుగువాడు. అందుకని అందరూ నన్ను మరింత అపార్థం చేసుకునే అవకాశంవుంది. అలాంటి అపవాదు భరించడం నా తరంకాదు. అందుకే మీ వాడిని సెలక్టు చెయ్యలేను. గతంలో నాకొకసారి ఇలాంటి అనుభవమే అయ్యింది. అనవసరంగా అపార్థాలకు లోనయ్యాను. అందుకే తెలిసి తెలిసి మరోసారి గోతిలోకి దిగడం నాకుఇష్టంలేదు... నువ్వంటే నాకు చాలాఇష్టం అయినా, నీకు సహాయపడే స్థితిలోలేను ఏం అనుకోకు..."

దక్షిణామూర్తికి చెవుల్లో విషం పోసినట్లయింది. కళ్ళు పచ్చబడ్డాయి.

"మరింకేమిటి విషయాలు? రేపు కొంచెం పెందరాళే రావోయ్ ఆఫీసుకి... మొన్న డీల్ చేస్తున్న ఫలానాఫైలు వ్యవహారం పూర్తియిందా?..."

మామూలుగా అడిగేరు మాధవరావు.

దేటికీ జవాబుచెప్పే స్థితిలోలేడు దక్షిణామూర్తి.

శలవు తీసుకుని బైటపడ్డాడు.

అతనికొక మిలియన్ డాలర్ ప్రశ్న తోచింది.

తెలుగువాడికి నాన్ తెలుగువాడు సహాయం చెయ్యడు. కారణం వాడు నాన్ తెలుగువాడు కనుక.

తెలుగువాడికి తెలుగువాడు సహాయం చెయ్యడు కారణం వాడు తెలుగువాడు కనుక.

అయితే మరి తెలుగువాడికి సహాయంచేసేది ఎవరు?

ఎవరు?? ఎవరు???

*




## రిబ్బన్ కటింగ్

కొత్తగాకట్టిన సినిమాహాలుకు మంత్రి మాధవరావు ప్రారంభోత్సవం చేయాల్సి వుంది. ఆ టైమ్ కానొచ్చింది. ఎంత సేపు చూసినా మంత్రిగారు రాలేదు.

ఇంతలో ఫోన్ వచ్చింది.

"నేను అర్జెంటుగా ఓ పనిమీద వెళుతున్నా. అందుచేత ప్రారంభోత్సవానికి రాలేకపోతున్నాను. దయచేసి మీరు ఆ రిబ్బనూ, కత్తెరా నాదగ్గరికి పంపించండి" అన్నారు ఫోన్‌లో మంత్రిగారు.

ఆర్. శ్రీనాధ్ (తణుకు)

## అందం - వికారం.

